



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 07 ఫిబ్రవరి 2026


## కనుమరుగవుతున్న.....
# పలుగురాళ్లగుట్ట



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 300 (సుమారు 46 ఎకరాలు) మరియు తేర్‌పోల్ శివారు సర్వే నెంబర్ 34 కలుపుకొని ఉన్న విస్తారమైన పలుగురాళ్లగుట్ట నేడు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదంలో ఉంది. ఒకే గుట్టలో సగం పట్టా భూమి, సగం ప్రభుత్వ భూమి ఉండడం అప్పటి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది.

***50 ఏళ్ల క్రితమే మొదలైన మైనింగ్***

సుమారు 50 సంవత్సరాల క్రితం ప్రైవేట్ వ్యక్తులు ఈ గుట్టపై మైనింగ్ వ్యాపారం ప్రారంభించారు. భారీ బ్లాస్టింగ్‌లతో పలుగురాళ్లను తవ్వి, రాయిని పౌడర్‌గా మార్చి లారీల ద్వారా హైదరాబాద్ ప్రాంతానికి రవాణా చేశారు. దాదాపు 20 సంవత్సరాల పాటు సాగిన మైనింగ్ వల్ల గుట్ట 2030 గజాల లోతుకు చేరింది.

నిబంధనలు గాలికొదిలేసిన నిర్వాహకులు

మైనింగ్ నిబంధనల ప్రకారం, తవ్వకాలు ముగిసిన తర్వాత ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చివేయాల్సి ఉంటుంది. కానీ నిర్వాహకులు అలా చేయకుండా పెద్ద
పెద్ద లోతైన గుంతలను మిగతా 2 లో..

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ మేజర్ న్యూస్:**

మున్సిపాలిటీలోని17 వ వార్డులో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే కేడం లింగమూర్తి చేతిగుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ 17 వ వార్డు అభ్యర్థి కేడం లింగమూర్తి చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి.హుస్నాబాద్ మున్సిపాలిటీ లో ఉన్న 20 కి 20 స్థానాలు గెలిపించండి.హుస్నాబాద్ లో ఎక్కడికి వెళ్లినా అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుంది.శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ,250 పడకల ఆసుపత్రి,ఇండస్ట్రియల్ పార్క్,గౌరవెల్లి ప్రాజెక్ట్ నిర్మాణం,అర్బన్ ఫారెస్ట్ పార్క్,రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు,పట్టణ సుందరీకరణ,చెరువుల అభివృద్ధి,మహిళకు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి సెట్విన్ ద్వారా శిక్షణ,యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్,ఏటిసి,ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి.రేవంత్ రెడ్డి నాయకత్వంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్,రేషన్ కార్డులు,సన్న బియ్యం,ఇందిరమ్మ ఇళ్లు ,సన్న వడ్లు బోనస్,మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు,ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా రైతు రుణమాఫీ మిగతా 2 లో..

## కేసీఆర్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు**

**రాళ్లకత్వలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న హరీష్ రావు**



**జిన్నారం మేజర్ న్యూస్:**

తెలంగాణ ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు.శుక్రవారం జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లకత్వలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నోటీసులు కేసులతో కాంగ్రెస్ అరాచక పాలన సాగిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కేసీఆర్తోనే సాధ్యమని తెలిపారు. జిన్నారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జి పాల సాయిరాం, నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి , రాష్ట్ర యువత నాయకులు వెంకటేష్ గౌడ్, స్థానిక నాయకులు, అభ్యర్థులు , గ్రామస్తులు ఓటర్లు పాల్గొన్నారు.

## 5 ఏళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి

8 లో..

## అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం



న్యాల్కల్ , మేజర్ న్యూస్



8 లో..

## 2030 నాటికి నవజాత శిశు మరణాల రేటును తగ్గించాలి




3 లో..

## కనుమరుగవుతున్న.....

# పలుగురాళ్లగుట్ట

(మొదటి పేజీ తరువాయి..)

అలాగే వదిలేసి వెళ్లారు. వర్షాకాలంలో గుంతల్లో నీరు నిలిచి మనుషులు, పశువులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసు కున్నాయి .మైనింగ్ పరిశ్రమల్లో పనిచేసిన పలువురు గ్రామస్తులు టీబీ, ఇతర ఊపిరితిత్తుల వ్యాధులతో మృతి చెందారు.

***గుంతలు పూడ్చని వారికే మళ్లీ అనుమతులు!***

ఆందోళన కలిగించే విషయం ఏమిటంటేడ గుంతలు



పూడ్చకుండా వెళ్లిపోయిన నిర్వాహకులకే మళ్లీ మైనింగ్ అధికారులు అనుమతులు ఇవ్వడం. పక్కనే ఉన్న పలుగురాళ్లను తిరిగి తవ్వుకుంటూ వెళ్లడం అధికారుల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోంది. రోడ్డు, బ్రిడ్జిల పేరుతో మట్టి తరలింపురోడ్డు వెడల్పు పనుల పేరుతో ఒక ప్రైవేట్ కాంట్రాక్టర్ సుమారు 3 ఎకరాల భూమి నుంచి మట్టిని తరలించాడు. మరో ప్రైవేట్ వ్యక్తి నేషనల్ ఐఐటి వద్ద బ్రిడ్జి నిర్మాణానికి రెండు రోజుల్లోనే మైనింగ్ అనుమతులు తీసుకొని, అనుమతులకు మించి మట్టి తరలించాడు .గ్రామస్తుల ఫిర్యాదులతోనే ఈ పనులు నిలిచి పోయాయి.

**రన్‌వే పేరుతో గుట్ట చదును రైతుల పొలాలకు ముప్పు**

సర్వే నెంబర్ 300లోని 23 ఎకరాల పట్టా భూమిలో ఓ ప్రైవేట్ వ్యక్తి రన్‌వే ఏర్పాటు కోసం గుట్టను చదును చేసి, చెట్లు తొలగించాడు. దీంతో గుట్ట కింద ఉన్న రైతుల పొలాల్లోకి మట్టి ప్రవహించి పంట భూములు దెబ్బతిన్నాయి.

మరో 23 ఎకరాల్లో మళ్లీ మైనింగ్ వ్యాపారం మొదలవడం స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది.

ప్రభుత్వ భూముల్లోనూ అక్రమ తవ్వకాలు

సర్వే నెంబర్ 34 (ప్రభుత్వ భూమి)లిలిలో అనుమతులకు మించి మట్టి తరలింపులు జరుగుతున్నాయి. సుమారు 10 ఎకరాల విస్తీర్ణంలో అక్రమ తవ్వకాలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి.

120 ఎకరాల పచ్చని గుట్టడ నేడు ఎడారిగా మారింది

ఒకప్పుడు 120 ఎకరాల విస్తీర్ణంలో పచ్చని చెట్లతో, ఆహ్లాదకర వాతావరణంతో ఉన్న పలుగురాళ్లగుట్ట, నేడు అక్రమ మైనింగ్ కారణంగా పర్యావరణ విధ్వంసానికి కేంద్రంగా మారింది.

అధికారుల ప్రయత్నాలు రాజకీయ అడ్డంకులు

ప్రస్తుత రెవెన్యూ అధికారులు, పర్యావరణ శాఖ ప్రభుత్వ భూములు కాపాడేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు అరకొర అనుమతులతో అనుమతులను మించి మట్టి తరలిస్తూ వ్యాపారం కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకోవాలి

గుంతలు పూడ్చని నిర్వాహకులకే మళ్లీ అనుమతులు ఇవ్వడం మైనింగ్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి:పర్యావరణాన్ని కాపాడాలిప్రభుత్వ భూములను రక్షించాలికోట్ల విలువైన పలుగురాళ్లగుట్టను కాపాడాలిచుట్టుపక్కల రైతుల భూములు పాడవకుండా చర్యలు తీసుకోవాలి స్థానిక రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.



## తెల్లాపూర్ లో ఉద్రిక్తత

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ లోని గద్దర్ చౌక్ వద్ద గల సర్కిల్లో కొద్దిరోజుల క్రితం తెల్లాపూర్ డివిజన్ కు చెందిన కొందరు వ్యక్తులు చత్రపతి శివాజీ విగ్రహాన్ని తీసుకువచ్చి ప్రతిష్టించారు. దీనిపై అప్పట్లో కొందరు అగ్రహం వ్యక్తం చేయడంతో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాగా శుక్రవారం నాడు చత్రపతి శివాజీ విగ్రహం ప్రక్కనే జ్యోతిరావుపూలే విగ్రహాన్ని మరి కొందరు కలిసి ఏర్పాటు చేశారు. దీంతో తెల్లాపూర్ సర్కిల్ వద్ద ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుది. శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వారికి, పూలే విగ్రహానికి ఏర్పాటు చేసిన వారికి మధ్య మాటామాటా పెరిగింది. శివాజీ విగ్రహం ఏర్పాటు చేసిన వర్గం పూలే విగ్రహాన్ని తీసివేయాలంటూ విగ్రహాన్ని కిందపడేసే ప్రయత్నం చేశారు. కాగా విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వర్గం వారు మాత్రం రెండు విగ్రహాలను ఉంచాలని పట్టుబట్టారు. పరిస్థి తోపులాటకు దారి తీసింది. విషయాన్ని తెలుసుకున్న కొల్లూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాల వారిని సర్కిల్ ప్రాంతం నుంచి బయటకు పంపించి వేశారు.

## గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

### *6వార్డు బిజెపి అభ్యర్థి అఖిల భాను కిరణ్ కి ఓటు వేసి గెలిపించండి ఎమ్మెల్సీ అంజిరెడ్డి*

**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికలవేళ బిజెపి అభ్యర్థి అఖిల భాను కిరణ్ ప్రచార పర్వంలో జోరుగా ముందుకు దూసుకెళ్తున్నారు. గడ్డపోతారం ఆరో వార్డులో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రచారాన్ని ఖాజీపల్లి జీఎంఆర్ కాలనీ లో ప్రచారం కొనసాగిస్తున్నారు. వార్డులోని ప్రజల నుంచి ఆమె ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. వార్డు అభివృద్ధికి ఓటర్లు అండగా నిలిచి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అఖిల భాను కిరణ్ ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒక్క అవకాశం ఇస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె ప్రచారంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. పువ్వు గుర్తులతో వార్డులో ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు.మహిళలు, యువకులు పెద్దలనుంచి ఆమె ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి..)

ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాం.20 మంది అభ్యర్థులను గెలిపించి నన్ను ఆశీర్వదించండి.10 సంవత్సరాల అభివృద్ధి రెండు సంవత్సరాల్లో జరిగింది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి నాకు అండగా ఉంచాలని కోరారు.

## ఎన్నికల ప్రచారంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**



ఎన్నికల ప్రచారంలో భాగంగ శుక్రవారం కోహీర్ పట్టణంలో బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవ్వరు నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి ప్రతి ఇంటికి ప్రతి కుటుంబానికి అందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని పట్టణంలో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్, జగదీశ్వర్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# 2030 నాటికి నవజాత శిశు మరణాల రేటును తగ్గించాలి

**భారతదేశంలో ప్రతి ఏటా పది లక్షల మంది నవజాత శిశువులు మరణిస్తున్నారు.**

**నవజాత శిశు సంరక్షణ పై పునరుజ్జీవన వర్క్‌షాప్**





**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**

భారతదేశంలో ప్రతి ఏటా పది లక్షల మంది నవజాత శిశువులు మరణిస్తున్నారు. ఇందులో ఐదు లో నాలుగు మరణాలు ప్రధానంగా పుట్టిన వెంటనే శ్వాస ఆడకపోవడం నెలలు నిండకుండానే పుట్టడం మరియు సంక్రమణలు వంటి నివారించదగిన కారణాల వల్లే సంభవిస్తున్నాయి. తెలంగాణలో నవజాత శిశు మరణాల రేటు ప్రతి 1000 జననాలకు 25గా ఉంది. ఇది జాతీయ సగటు 28 కంటే తక్కువ అయినప్పటికీ, దక్షిణ భారతదేశ రాష్ట్రాలలో ఇదే అత్యధికం. దేశం లో లో ప్రతి 10 సెకనులకి ఒకరు మరణిస్తున్నారు. కేవలం నవజాత శిశువులపైనే కాకుండా, కౌమార దశ నుండి గర్భధారణ, ప్రసవ సమయం వరకు సరైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ మరణాలను నివారించవచ్చు.తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా, ఇస్నాపూర్ మండలం, చిట్కుల్ గ్రామంలోని మహేశ్వర మెడికల్ కాలేజ్, నవజాత శిశు సంరక్షణ మరియు పునరుజ్జీవనం పై డిసెంబర్ 13, 14, 2025, జనవరి 9, జనవరి 23, మరియు ఫిబ్రువరి 6 2026 వ తేదీలలో ప్రత్యేక వర్క్‌షాప్‌లను నిర్వహించింది. శ్వాస ఆడకపోవడం, పాలు సరిగా తాగకపోవడం, హైపోథెర్మియా (శరీర ఉష్ణోగ్రత తగ్గిపోవడం) మరియు ఇన్ఫెక్షన్ల (సంక్రమణలు) వల్ల సంభవించే నవజాత శిశు మరణాలను అరికట్టడంలో వైద్యులు మరియు నర్సుల నైపుణ్యాలను మెరుగుపరచడం ఈ వర్క్‌షాప్ ముఖ్య ఉద్దేశం. లేబర్ రూమ్ (ప్రసూతి గది) మరియు ఆపరేషన్ థియేటర్లలో నవజాత శిశువులకు సరైన సంరక్షణ అందించడం ద్వారా, నవజాత శిశు మరణాల రేటును తగ్గించాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యానికి మరియు భారత ప్రభుత్వ దార్శనికతకు తోడ్పడటం దీని అంతిమ లక్ష్యం.ఈ సందర్భంగా మెడికల్ కాలేజ్ సీనియర్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ:

"మా కాలేజ్ ప్రారంభమైనప్పటి నుండి అన్ని విభాగాలలో క్లినికల్ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా వైద్యులు మరియు నర్సుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి అనేక చర్యలు తీసుకుంటోంది. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ మరియు నేషనల్ నియోనాటాలజీ ఫోరమ్ లాటర్ డే సెయింట్స్ చారిటీస్, జాన్సన్ అండ్ జాన్సన్, ఫోగ్సి, సోమీ మరియు గివ్ 2 ఏషియా సంయుక్తంగా రూపొందించిన, ఈ ' నవజాత శిశు సంరక్షణ మరియు పునరుజ్జీవన' (నియోనాటల్ రీససిటేషన్) వర్క్‌షాప్ నిర్వహించబడింది. భవిష్యత్ వైద్య సిబ్బందికి అవసరమైన నైపుణ్యాలను ఇది అందిస్తుందని వారు పునరావృతం చేశారు. ప్రధానంగా నర్సులు మరియు డాక్టర్లు అయిన వారి కోసం ప్రాథమిక నూతనజన్మ శిశు సంరక్షణ కోర్సు నిర్వహించడం జరిగింది 2025 డిసెంబర్ 9 & 10 తారీఖుల్లో మరియు 2026 జనవరి 9,23 ఆచరణాత్మక శిక్షణ కోసం బాల చికిత్స విభాగ డాక్టర్లు (పీడియాట్రిషన్లు), నర్సులు మరియు పాల్గొని నూతనశిశు పునరుజ్జీవన మరియు కీలక నూతనశిశు సంరక్షణ శాస్త్రంలో శిక్షణ పొందారు. ఈ కోర్సు ఈ రోజు ఫిబ్రువరి 6వ తేదీలో, బాల చికిత్స విభాగం,నర్సింగ్ మరియు మత్తు మందు విభాగాల (అనస్థీషియా) తో పాటు సామాజిక వైద్య విభాగం, అత్యవసర వైద్య విభాగాల సభ్యుల శిక్షణ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకున్నది. మానికిన్లు (పిలల్ల నమూనా బొమ్మలు), శిక్షణ పుస్తకాలు మరియు ఇతర సిమ్యులేషన్ పరికరాలతో కూడిన అవసరమైన శిక్షణ సామగ్రి అందుబాటులో ఉన్నందున వారి తగిన శ్రద్ధ మరియు వినయాన్ని చూపాలని ఆయన కోరారు.

బాల చికిత్స విభాగం (పీడియాట్రిక్స్) ప్రొఫెసర్ మరియు కోర్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ:

"వైద్య రంగంలో అత్యుత్తమ ప్రమాణాలకు మారుపేరైన మహేశ్వర మెడికల్ కాలేజ్, తన మత్తు మందు విభాగం (అనస్థీషియా), సామాజిక వైద్య విభాగం, మరియు ప్రసూతి విభాగాల ప్రొఫెసర్లు, రెసిడెంట్ డాక్టర్లు మరియు నర్సులకు సరైన నైపుణ్యాలను అందించడంలో సరైన దిశలో పయనిస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు యునిసెఫ్ ప్రోటోకాల్స్ ప్రకారం నవజాత శిశువులను కాపాడటం, వారి మనుగడను మెరుగుపరచడం మరియు ఆరోగ్యకరమైన పద్ధతులను పాటించడం మా లక్ష్యం. మమత మెడికల్ కాలేజ్ హెచ్ఓడి డాక్టర్ బుడేన్ సాబ్, మల్లారెడ్డి మెడికల్ కాలేజ్ నుండి డాక్టర్ సుమ ప్రియ, డాక్టర్ మురళీకృష్ణ మరియు మా కాలేజ్ నుండి డాక్టర్ ఉదయ్‌కాంత్, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ భాను ప్రకాష్ వంటి ప్రముఖ ఫ్యాకల్టీ సభ్యులు మనకు అందుబాటులో ఉండటం మన అదృష్టం. వీరి ద్వారా శిశు సంరక్షణ నైపుణ్యాలను మెరుగుపరచుకోవడం ద్వారా, శాస్త్రీయంగా దృఢమైన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించగలమని ఆయన అభిప్రాయపడ్డారు."బాల చికిత్స విభాగం (పీడియాట్రిక్స్) అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. మంజునాథ్ మాట్లాడుతూ:" భారత దేశ నవజాత కార్యాచరణ ప్రాణాళిక (ఇండియా న్యూబోర్న్ యాక్షన్ ప్లాన్ ) ద్వారా నివారించదగిన నవజాత శిశు మరణాలను అంతం చేయడానికి ప్రణాళిక రూపొందించబడింది. 2030 నాటికి నవజాత శిశు మరణాల రేటును ఏక అంకెకు కు (10 కంటే తక్కువకు) తీసుకురావాలని భారత ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశంలో జరిగే ప్రతి ప్రసవం వద్ద నవజాత శిశు సంరక్షణలో శిక్షణ పొందిన వైద్య సిబ్బంది ఉన్నప్పుడే ఇది సాధ్యమవుతుంది. ఈ వర్క్‌షాప్‌లో 45 మంది పాల్గొన్నారు. వారికి శిక్షణకు ముందే చేపుస్తకాలను(హ్యాండ్ ఔట్స్) పంపిణీ చేశాము. ప్రమాద చికిత్స విభాగం (క్యాజువాలిటీ), ప్రసూతి, అనస్థీషియా(మత్తు మందు విభాగం) మరియు బాల చికిత్స విభాగం (పీడియాట్రిక్స్) విభాగాల వైద్యులు మరియు నర్సులకు ఆచరణాత్మక అంశాలలో పూర్తి స్థాయి శిక్షణ మరియు మూల్యాంకనంనిర్వహించాము.'

*'సంప్రదించాల్సిన చిరునామా:డాక్టర్ మెట్టు ప్రదీప్ రెడ్డి,ప్రొఫెసర్, పీడియాట్రిక్స్ విభాగం, మహేశ్వర మెడికల్ కాలేజ్, చిట్కుల్*

*మొబైల్ నం. 88972 42789*






**PUBLIC NOTICE**

The General public is hereby informed that, my client Mr. Mohd Noor Ali S/o. Mohd Zahed Ali is the absolute owner and possessor of all that Residential Plot Nos. 1/Part (Northern Side) and 2/Part (Southern Side), in Sy.No. 51, each admeasuring area 150.00 Sq.Yards., total two plots admeasuring 300.00 Sq.Yds., L.P.No. 13/2021/H, vide N.A. Proceeding No. B/646/2019, issued by Revenue Divisional Officer, Zaheerabad Division, Situated at "GREEN PARK COLONY PHASE-II, Zaheerabad Town and Mandal, Sangareddy District - Property-A & B having Purchased the same plots properties from his Vendors and Family members vide Regd. Sale Deed Nos. 710 of 2025 & 709 of 2025 both are dated 28-01-2025, Registered before the office of the S.R.O., Zaheerabad. My client further informed that now my client going to obtained loan from Au Small Finance Bank, Zaheerabad Branch in respect of the above plots properties and in this regard my client declare that 1. Mr. Mohd Zahed Ali (joint owner and brother) 2. Mr. Mohd Mazher Ali (joint owner and brother) 3. Smt. Hafeeza Begum (Mother), 4. Smt. Rafath Sultana (Sister) are only legal heirs of deceased joint owner and brother late. Mohd Azher Ali and they are not having any objection for the above loan. My client further inform that any other person or persons having any interest or objections with regard above transaction in respect of the above plots properties, they will contact to my client counsel as stated below address within 10 days from the date of publication and take notice that if no objection claims are received within period prescribed above my client will proceed with transaction as if there no party claims objections disputed in respect of above said plots properties.

**SCHEDULE OF PROPERTY**

All that Residential Plot No. 1/Part (Northern Side) & 2/Part (Southern Side), in Sy.No. 51, each admeasuring area 150.00 Sq.Yards., total admeasuring 300.00 Sq.Yds., L.P.No. 13/2021/H, vide N.A. Proceeding No. B/646/2019, issued by Revenue Divisional Officer, Zaheerabad Division, Situated at "GREEN PARK COLONY PHASE-II, Zaheerabad Town and Mandal, Sangareddy District and bounded by: Plot No-A North : Plot No. 2, South: Remaining Plot No. 1/Part (Southern Side) East: 60'-00" Wide Master Plan Road, West Plot No. 4, Plot No. B-North: Remaining Plot No. 2/Part (Northern Side), South: Plot No. 1, East-60'-00" Wide Master Plan Road, West: Plot No. 3.

**Sd/- MUQTHAR AHAMED, B.A., LL.B, Advocate**
Shanthi Nagar, Zaheerabad Town,
Sangareddy District-502 220, **Cell: 9948035652.**


# భారీ మెజార్టీతో గెలిపించండి

**ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తా**

**12వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగరాజు**



**అందోల్ మేజర్ న్యూస్:**

జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో 12 వ వార్డు అభ్యర్థి ని గెలిపిస్తే ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేరుస్తానని మాజీ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు అన్నారు. శుక్రవారం పురపాలక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తను ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను కలిశారు. కాంగ్రెస్ పార్టీ బలపరి చిన అభ్యర్థి కొరబోయిన సరస్వతి పోచయ్యను హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజా ర్టీతో గెలిపించాలని అన్నార తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

## మద్యం, షిఫ్టు కారు స్వాధీనం వ్యక్తిపై కేసు నమోదు చేసిన బొల్లారం పోలీసులు

**జిన్నారం మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల బెల్టు షాపులలో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా ఉపందుకున్నాయి. అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో బొల్లారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా మాదారం శివారులో షిఫ్ట్ కారు లో మద్యం పట్టుబడింది.చాకలి మహేష్ బెల్ట్ షాపు నిర్వాహకుడు నర్సింలు వైన్స్ షాపు నుంచి మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు అమ్మాలి అనుకున్నాడు. ఈ క్రమంలో పోలీసులు అక్రమార్కులను అదుపులోకి తీసుకొని విచారించారు. కారులో మొత్తం 78 లీటర్ల బీర్లు విలువ 19వేలు, విస్కీ 26. 640 లీటర్లు విలువ 29వేలు, దాదాపు 14 లీటర్ల మద్యం మొత్తం విలువ మార్కెట్లో 48 వేలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. మద్యంతోపాటు స్విఫ్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకొని ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బెల్ట్ షాపులను నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తూ అధిక ధరలకు మద్య విక్రయాలు చేపట్టడం నేరమని సిఐ రవీందర్ రెడ్డి హెచ్చరించారు. అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

**మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటాను.**

**కౌన్సిలర్ అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్**



**అందోల్ మేజర్ న్యూస్:**

ఆందోల్– జోగిపేట మున్సిపాలిటీలో( 9)వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం 9వ వార్డు లో గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే నాదృష్టికి తీసుకువస్తే రాష్ట్ర మంత్రి దామోదర దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె అన్నారు.వార్డును ఆదర్శవంత తీర్చిదిద్దడమే నా ఆశయం అన్నారు. గతంలో ఉన్న వారిని చూశారు ఇప్పుడు వచ్చే వ్యక్తిని చూడండి ఆగండి ఆలోచించండి ఆలోచించి మీ అమూల్యమైన ఓటు చెయ్యి గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి ని గెలిపిస్తే ఒక్కో వార్డుకు 8 కోట్ల రూపాయల తో అభివృద్ధి

## సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో జయా చైతన్య రెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుంది. ఒక వైపు జగ్గారెడ్డి అభ్యర్థులకు, నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తుంటే మరో వైపు జగ్గారెడ్డి కూతురు యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రటరీ జయా రెడ్డి ఇంటిటి ప్రచారం తో సంగారెడ్డి పట్టణాన్ని చుట్టేస్తున్నారు. ఇంకోవైపు డిసిసి అధ్యక్షురాలు, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ఉదయం నుండి రాత్రి వరకు అందుబాటులో ఉంటూ ప్రచారాన్ని ముందుకు నడిపిస్తున్నారు. జయా చైతన్య రెడ్డి శుక్రవారం సంగారెడ్డి పట్టణం లో ని 1 ,2,3 వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటిటికి వెళ్లి అందరినీ పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జయా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మీ గల్లీ లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. జగ్గారెడ్డి లాంటి నాయకుడు చాలా అరుదుగా ఉంటారని, అంతటి నాయకుడు మీకు అండగా ఉన్నాడని, కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటేసి ఆదరించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పట్టణం లో 17 వ వార్డు తో పాటు సదాశివపేట పట్టణం లోని ఒకటవ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రానున్న మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటు ఒదని, ప్రజలు ఆలోచించి ఓటేయాలని సూచించారు.

# మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన పటాన్చెరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు గారి నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారి నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు.

# ప్రచారాన్ని ముమ్మరం చేసిన ఇండిపెండెంట్ అభ్యర్థి జ్యోతి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపాలిటీ ఎన్నికల్లో సంగారెడ్డి లోని 30 వ వార్డులో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జ్యోతి ప్రచారాన్ని ఉధృతం చేసారు. వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. గతంలో 33 వ వార్డులో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తనను మళ్ళీ గెలిపిస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు చంద్రిక కరుణాకర్ వార్డు పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తా

### 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఆకుల చిట్టిబాబు



**అందోల్ మేజర్ న్యూస్:**

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధి అధికార పార్టీకే సాధ్యమవుతుందని 15వ వార్డు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 15వ వార్డులో ఇంటింటికి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని. హస్తం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల చిట్టిబాబు ఓటర్లను కోరారు. చిత్త శుద్ధితో పని చేస్తాన్నని ఆశీర్వ అన్నాతి కలు వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నీటి సమస్య, మురికి కాలువల నిర్మాణం, పారిశుద్ధ్య పనులు వంటివి పరిష్కరిస్తా మన్నారు. ప్రజాసేవ చేసేందుకు కౌన్సిలర్ గా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రచారం చేస్తున్న చిట్టిబాబు 15వ వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని, మంత్రి సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి పెండింగ్ పనులు పూర్తి చేయిస్తానన్నారు. వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపల్ ప్రజలు అభివృద్ధి చేసే ప్రభుత్వా నికే పట్టం కట్టాలని కోరారు.

## ఆదరించి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపుతా

### 3వ వార్డు కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి మర్రి అరుణ కుమారి

**అందోల్ మేజర్ న్యూస్:**



ఆదరించి ఆశీర్వదిస్తే.. అభివృద్ధి చేసి చూపుతానని, అందోల్– జోగిపేట మున్సిపాలిటీ అభివృద్ధి అధికార పార్టీకే సాధ్యమవుతుందని 3వ వార్డు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మర్రి అరుణ కుమారి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 3వ వార్డులో ఇంటింటికి ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని, హస్తం గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. చిత్త శుద్ధితో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సీసీ రోడ్లు,నీటి సమస్య, మురికి కాలువల నిర్మాణం, పారిశుద్ధ్య పనులు వంటివి పరిష్కరిస్తా మన్నారు. మంత్రి సహకారంతో మరిన్ని నిధులు తెచ్చి పెండింగ్ పనులు పూర్తి చేయిస్తానన్నారు. వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, మున్సిపల్ ప్రజలు అభివృద్ధి చేసే ప్రభుత్వా నికే పట్టం కట్టాలని కోరారు.ఆమె వెంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, నాయకులు సురోతం రెడ్డి , యూత్ కాంగ్రెస్ నాయకుడు శివ ఉన్నారు.

## బీఆర్ఎస్ మాయ మాటలను నమ్మకండి

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరుణ్

**అందోల్ మేజర్ న్యూస్:**

బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసిన అన్యాయాన్ని గుర్తు చేసుకుంటూ, 1వ వార్డు అభివృద్ధిని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మీ ముందుకు వస్తున్న అంటూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గడ్డి అరుణ్ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం 1 వ వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో నెలకొన్న సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని, వార్డులలో అసంపూర్తిగా ఉన్న సిసి రోడ్డు పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీని ఇచ్చారు.

# గల్లీ గల్లీలో గులాబీ జోరు

## అనిల్ గౌడ్‌కు పెరుగుతున్న మద్దతు!
## ఇంద్రేశం 14వ వార్డులో ఇంటింటా ప్రచారం
## స్థానికుల సమస్యలపై హామీలు



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

ఇంద్రేశం మున్సిపాలిటీ 14వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి రాచమల్ల అనిల్ గౌడ్ ప్రచారాన్ని దూకుడుగా కొనసాగిస్తున్నారు. కార్యకర్తలతో కలిసి కాలనీల్లో ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలుసుకుని మద్దతు కోరారు. ప్రజలకు ప్రచార పత్రాలు అందజేస్తూ స్థానిక సమస్యలను తెలుసుకున్నారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు, వీధి లైట్లు వంటి సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని అనిల్ గౌడ్ హామీ ఇచ్చారు. పలుచోట్ల మహిళలు, యువత ఆయనకు స్వాగతం పలికి తమ సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ 14వ వార్డులో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థి రాచమల్ల అనిల్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే నాయకుడిగా అనిల్ గౌడ్ పనిచేస్తారని, వార్డు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు. కార్యకర్తలు గులాబీ జెండాలతో నినాదాలు చేస్తూ ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.



## బిజెపి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించండి ఎంపీ రఘునందన్ రావు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఓటేస్తే బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి,చింత ప్రభాకర్ చేసిన అభివృద్ధి శూన్యమని బిజెపికి ఓటు వేస్తే నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. పట్టణాలను అమృత్ సిటీలు గా ప్రకటించి పట్టణాల అభివృద్ధికి సరికొత్త ప్రణాళిక రూపొందిస్తున్న గొప్ప పార్టీ బిజెపి అని ఆయన అన్నారు. బిజెపిని ఎదుర్కొనే దమ్ము కాంగ్రెస్ బిఆర్ఎస్ లకు లేదని సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎగిరేది బిజెపి జెండా అని ఆయన అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను సందర్శించిన సర్పంచ్

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



మండల పరిధిలోని మానియార్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళను గ్రామ సర్పంచ్ రాజుకుమార్ సందర్శించి పరిశీలించారు. గ్రామ సర్పంచ్ రాజుకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నీరు పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు అని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. గ్రామంలో లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## తై బజార్ వేలం పాట

**కోహిర్, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని మానియార్ పల్లి గ్రామంలో ప్రతి సోమవారం జరుగబోయే (సంత) అంగడి తైబజార్ వేలం పాట గ్రామ సర్పంచ్ రాజుకుమార్ ఆధ్వర్యంలో వేలం పాట వేశారు. శుక్రవారం వేలంపాట వేయగా బెగరి దయాకర్ రూ. 16,200లకు దక్కించుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ తరపున సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో తీర్మానం చేయడం జరిగింది. సహకరించిన గ్రామస్తులకు గ్రామ సర్పంచ్ అభినందనలు తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ లో చేరిన ఐలేష్

**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

రామచంద్రాపురం డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు ఐలేష్ స్థానిక నాయకులతో కలిసి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం నగరంలోని హరీష్ రావు నివాసంలో ఐలేష్ కు గులాబీ కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ఐలేష్ ధీమా వ్యక్తం చేశారు.

## 6వార్డులో స్వతంత్ర అభ్యర్థి చిట్ల సరిత సత్యనారాయణ ప్రచారానికి స్థానికుల బ్రహ్మరథం



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికలవేళ స్వతంత్ర అభ్యర్థి ప్రచార పరవంలో జోరుగా ముందుకెళ్తున్నారు. మాజీ సర్పంచ్ చిట్ల సత్యనారాయణ సతీమణి చిట్ల సరిత స్వతంత్ర అభ్యర్థిగా ఆరో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. కాజిపల్లి జిఎంఆర్ కాలనీ 6వ వార్డులోని ప్రజల నుంచి ఆమె ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. వార్డు అభివృద్ధికి ఓటర్లు అండగా నిలిచి బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని సరితా సత్యనారాయణ ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒక్క అవకాశం ఇస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె ప్రచారంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. బ్యాట్ గుర్తులతో వార్డులో హల్చల్ చేస్తూ ప్రచారాన్ని చేపట్టడం విశేషం. మహిళలు, యువకులు పెద్దలనుంచి ఆమె ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 6వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గండి స్వప్న కుమార్ యాదవ్ ప్రచారానికి స్థానికుల బ్రహ్మరథం



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపాలిటీ ఎన్నికలవేళ బిఆర్ఎస్ అభ్యర్థి గండి స్వప్న కుమార్ యాదవ్ ప్రచార పరవంలో జోరుగా ముందుకెళ్తున్నారు. గండి స్వప్న కుమార్ యాదవ్ బిఆర్ఎస్ ఆరో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా ప్రచారాన్ని జిఎంఆర్ కాలనీ ఖాజీ పల్లి లో ప్రచారం కొనసాగిస్తున్నారు. వార్డులోని ప్రజల నుంచి ఆమె ప్రచారానికి విశేష స్పందన లభిస్తోంది. వార్డు అభివృద్ధికి ఓటర్లు అండగా నిలిచి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గండి స్వప్న కుమార్ యాదవ్ ఓటర్లను కలిసి విజ్ఞప్తి చేశారు. ఒక్క అవకాశం ఇస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె ప్రచారంలో ఓటర్లకు భరోసా కల్పిస్తూ ముందుకెళ్తున్నారు. కారు గుర్తులతో వార్డులో ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు.మహిళలు, యువకులు పెద్దలనుంచి ఆమె ప్రచారానికి మంచి స్పందన లభిస్తోంది. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రచారం ఉధృతం చేసిన 34 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి రాజీయబేగం యాదుల్

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

జహీరాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసుకుపోతున్నాయి. 34వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి రజీయబేగం యాదుల్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పట్టణంలోజరిగిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. వార్డుకు ఎక్కువ నిధులు తెచ్చి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రచారంలో పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని పాతకేరి నందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పులిమామిడి మమత పక్షాన టి.జి. ఐఐసీ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి గారు పాల్గొన్నారు. ఇట్టి సందర్భంగా వారు మాట్లాడుతూ గతకాలంలో కూడా పులిమామిడి రాజు 12 వ వార్డు ప్రజలకు ఎంతగానో సేవా కార్యక్రమాలు నిర్వహించారని, 12 వ వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ప్రభుత్వం ద్వారా వచ్చిన పథకాలను కూడా ప్రజలకు అందజేసేలా చూశారాని వారి లాంటి మంచి మనసున్న వ్యక్తి మీకు దొరకడం 12 వ వార్డు ప్రజల అదృష్టమని నిర్మల జగ్గారెడ్డి గారు అన్నారు. ఈ సారి బి.సి మహిళ వచ్చిన సందర్భంగా వారి సతీమణి పులిమామిడి మమత కాంగ్రెస్ పార్టీ తరపున పోటీలో ఉన్నారని, మళ్ళీ వారిని గెలిపించుకుంటే 12 వ వార్డును మరింత అభివృద్ధి చేస్తారని వారి తరపున నేను హామీ ఇస్తున్నాను. ప్రస్తుతం మన రేవంతన్న ప్రభుత్వం అందుబాటులో ఉందని ప్రజలందరూ ఇట్టి విషయాన్ని గమనించి అధికార పార్టీకి మీ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ అభ్యర్థి పులిమామిడి మమత చేతి గుర్తుకు వేసి వారిని భారీ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. 12 వ వార్డులో ఇంతవరకే కారును ప్రజలందరూ కలిసి ఫంచర్ చేశారని, ఈ ఎన్నికల తరువాత పూర్తిగా గ్యారేజికి పర్మనెంట్ గా పంపించగలరని 12 వ వార్డు ప్రజలకు తెలియ పరిచారు. ఇట్టి కార్యక్రమంలో సీడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, చెర్యాల అంజన్న,పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, 12 వార్డు ఇంచార్జ్ వడ్ల బింబాధర్ చారి, కంది కృష్ణ, వార్డు ప్రజలు, పిఎంఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# పాత పంటలే ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి

## పాత పంటలలోనే అధిక పోషకాలు

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

పాత పంటలతోనే అధిక పోషకాలు ఉంటాయని పాత పంటలే మంచి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య స్పష్టం చేశారు,శుక్రవారం నాడు మండల పరిధిలోని నాగ్వార్ గ్రామంలో డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 26వ పాత పాటల జాతర మహోత్సవ కార్యక్రమాన్ని డిడిఎస్ డైరెక్టర్ తెలుగురి దివ్య, మార్కెటింగ్ మేనేజర్ మాణిక్యం,కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ శైలజ, స్థానిక సర్పంచ్ గురుదాస్ లతో కలిసి పూజలు నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. తధానంతరం పాత పంటల నిర్వహణపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్ల ఊరేగింపు ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ రసాయన ఎరువులతో పంటలను సాగు చేస్తున్న ఈ రోజుల్లో రోజురోజుకు భూసారం దెబ్బతింటుందని దీంతో ప్రతి ఒక్కరు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు రసాయన ఎరువులు వాడకం మానేసి సేంద్రియ ఎరువుల ద్వారా పాత పంటలు పండించి వాటిని భుజించి తమ తమ ఆరోగ్యాలను సంరక్షించుకోవాలని సూచించారు.పాత పంటల జాతరపై ప్రచారం నిర్వహిస్తున్న డెక్కన్ డెవలప్మెంట్ సంస్థ కృషి చాలా అభినందనీయమని పేర్కొన్నారు.డి డి ఎస్ డైరెక్టర్ వెలుగూరి దివ్య మాట్లాడుతూ నానాటికి అంతరించిపోతున్న పాత పంటలను మళ్లీ పునరుద్ధరించాలనే సంకల్పంతో తమ సంస్థ ఆధ్వర్యంలో 26 సంవత్సరాల నుండి పాత పంటల జాతరను కొనసాగిస్తున్నామన్నారు.వివిధ గ్రామాల రైతులు పాత పంటల అవగాహన పెంచుకొని వాటిని పండించాలని కోరారు పాత పంటల ధాన్యాలు తమ సంస్థ వద్ద అందుబాటులో ఉన్నాయని అవసరం ఉన్న రైతులు డిడిఎస్ కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. జయరాజ్ బృందం సభ్యులు బుర్రకథ ద్వారా పాత పంటలపై అవగాహన కల్పించారు.ముందుగా పాత పంటలు పండించిన మహిళ రైతుల అనుభవాలు సమావేశంలో వీడియో దృశ్య మాలిక ద్వారా చూపించారు.ఈ హైదరాబాదులోని సెయింట్ మేరీ డిగ్రీ కాలేజీ విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొని పాత పంటల లో అధిక పోషకాలు,వాటి సాగుపై డిడిఎస్ అధికారులతో సంప్రదించి తెలుసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శేఖర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీ విట్టల్, నాయకులు జ్ఞానేశ్వర్, పాండు శ్రీనివాస్, ఆబెద్ అలీ, పలువురు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల రైతులు డిడిఎస్ సంస్థ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# రూ.లక్ష విరాళం అందజేసిన కాల్వగడ్డ రాజ్ కుమార్



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కల్వగడ్డ రాజ్ కుమార్ తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని కొల్లూరు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఉత్సవాలకు తనవంతుగా రూ.లక్ష విరాళంగా అందజేశారు. కుర్మ సంఘం అధ్యక్షులు షిందం రాజు, డిస్కో మల్లేష్, సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ఆర్.కే ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాల్వగడ్డ రాజ్‌కుమార్ ని ఆత్మీయంగా కలిసి శ్రీ బ్రహ్మరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ పవిత్ర కార్యక్రమానికి తప్పక హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కల్వగడ్డ రాజ్ కుమార్ ను డిస్కో మల్లేష్ ప్రత్యేకంగా కోరారు. ఈ సందర్భంగా వారికి రాజ్ కుమార్ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. కొల్లూరు లోని ప్రజలందరూ కలిసిమెలిసి ఉంటూ స్వామివారి ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన సూచించారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా 13వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగమణి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 13 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నాగమణి అన్నారు. అన్నారు. మొట్టమొదటిసారి రాజకీయాల్లోకి వచ్చిన నేను, రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆమె అన్నారు. ప్రజాసేవ కై ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆమె అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, జీవన్, కాలనీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రచారం ఉధృతం చేసిన 27 వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మంజుల నాగరాజుగౌడ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ప్రధాన పార్టీలు ప్రచారంలో దూసు కుపోతున్నాయి. 27వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి మంజుల నాగరాజుగౌడ్ తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా పట్టణంలోజరిగిన అభివృద్ధి శూన్యం అని ఆమె అన్నారు. వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలు ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. వార్డుకు ఎక్కువ నిధులు తెచ్చి ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు భారీ బలం...

## ఖాళీ అవుతున్న కారు...
## కాంగ్రెస్‌లోకి వరుస చేరికలు!..



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతున్నది. దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు, చెర్వపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కి చెందిన నాయకులు చిట్టి పాక కుమారస్వామి చిట్టిపాక రాజు బదనకంటి బాలరాజు బదనకంటి మల్లేశం చిట్టిపాక మహేష్, చిట్టిపాక శ్రీకాంత్ చిట్టిపాక రాకేష్ చిట్టిపాక రఘువరన్ బదనకంటి సాయిబాబా 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పిట్ల రజిత స్వామి ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని ప్రజల విశ్వాసంతో దుబ్బాక పట్టణంలో కాంగ్రెస్ మరింత బలపడుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో శ్రీ కూడవెల్లి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ ఉషయ్య గారి రాజిరెడ్డి గోరంట్ల రామ్ రెడ్డి రంజిత్ రెడ్డి చిట్టిపాక పోశయ్య చిట్టిపాక సిద్ధయ్య మద్దుల యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిడితే అభివృద్ధి అవుతుందా కిషన్ రెడ్డి..

## దుబ్బాక కు రైలు లో నిధులు లో తెస్తాడు అనుకుంటే కే సి అర్ ను నన్ను తిట్టడానికేనా వచ్చింది..?
## పార్లమెంటుకు డుమ్మా కొట్టి న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఉరగబెట్టింది ఏమి లేదు...
## మేము ప్రాజెక్టులు నిర్మిస్తే కనీసం పూడికనైనా తీయరా..?
## బి ఆర్ ఎస్ అభ్యర్థులకు అండగా నిలవాలి...
## ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి....

**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక నియోజక వర్గంలో మన కెసిఆర్ ప్రాజెక్ట్ లు నిర్మించి పంట పొలాలకు సాగునీరు అందిస్తే, అధికారం లోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త కాలువలు నిర్మించక పోగా పూడిక కూడా తీయడం లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా దుబ్బాక పట్టణ పరిధిలోని ధర్మాజీపేట లో గోవిందగారి శోభారాణి విష్ణువర్ధన్ రెడ్డి బూర బాబు వనం రమేష్ మూర్తి సంధ్య శ్రీనివాస్ రెడ్డి లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎన్నికల్లో డిపాజిట్ రాని వ్యక్తులు మేము అధికారం లో ఉన్నామని బీరాలు పలుకుతున్నారని ధర్మాజీపేట కు ఎం చేశారని ఆయన ప్రశ్నించారు. మాయమాటలు చెప్పి అధికారం లోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. మహిళలకు రూ.2500పించిన్, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం పించిన్ పెంపు ఏమయిందని రైతు భరోసా వస్తుందా అని అయన ప్రశ్నించారు. అధికారం లో ఉన్నామని జబ్బలు చరుచుకునే కాంగ్రెస్ నాయకులు మల్లన్న సాగర్ ఉప కాలు వలు ఎందుకు నిర్మించడం లేదని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ డుమ్మా కొట్టి ఢిల్లీ కెల్లి ప్రత్యేక విమానంలో వొచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓరుగపెట్టిందేమి లేదన్నారు. దుబ్బాకకు రైలో నిదులో తెస్తాడు అనుకుంటే నన్ను,కెసిఆర్ ను తిట్టడానికే వచ్చిండన్నారు.ే ంవంత్ సర్కార్ రెండేళ్లు గడిచినా పైసా పనిచేలేదని బీజేపీ తో ఒరిగేదేమి లేదన్నారు .కెసిఆర్ కు దుబ్బాక అంటే ఎంతో ప్రేమని మరో అందరికీ తెలుసు అన్నారు. రెండేళ్లలో మన ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. ధర్మాజీపేట లో ఎక్కడికి వెళ్లినా కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్దే కనిపిస్తుందన్నారు.. గత ఎన్నికల్లో బీజేపీ కాంగ్రెస్ కు కాల్చి వాత పెట్టినా సిగ్గు రావడ ంలే దన్నారు. దున్నపోతు కు గడ్డి వేసి పాలు ఇవ్వమంటే ఇవ్వదని కాంగ్రెస్ బీజేపీ లకు ఓట్లు వేస్తే మోర్లో వేసినట్లే ఉంటుందన్నారు. ధర్మాజీపేట ఉద్యమాల గడ్డ అని కెసిఆర్ కు మొదటి నుండి అండగా నిలుస్తుందన్నారు. ఇక్కడ పెండింగ్ లో ఉన్న కుల సంఘాలకు నిధులు ఇవ్వడంతో పాటు రొడ్లు మురికి కాలువల నిర్మాణంతో పాటు బస్ సౌకర్యం కల్పిస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లో కూడా ఒక అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసి అభివృద్ధి తో పాటు వారికి మళ్లీ ఎన్నికల్లో ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎవ్వరు పైసలిచ్చినా తీసుకోవాలని ఓట్లు మాత్రం కారు గుర్తుకే వేయాలని ఆయన కోరారు. ఎన్నికల ప్రచారం సందర్బంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ప్రజలు ఘన స్వాగతం పలికారు.



## చిట్టి లక్ష్మి రాంరెడ్డిల స్మారకార్థం టోర్నమెంట్

**మేజర్ న్యూస్, కొండపాక :**

యువత క్రీడల్లో రాణించాలని, మండలంలో ఉన్న క్రీడాకారుల ప్రతిభాపాటవాలను వెలికి తీసి యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో స్వర్గీయ చిట్టి లక్ష్మి రామ్ రెడ్డిల స్మారకార్థం సిడిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 16 నుంచి కొండపాక, కుకునూరు పల్లి మండల స్థాయి క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రికెట్ లో గెలుపొందిన విన్నర్ జట్టుకు ట్రోఫీ తో పాటు 50 వేల నగదు బహుమతి, రన్నర్ కి ట్రోఫీ, 25 వేల నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. అలాగే వాలీబాల్ లో గెలుపొందిన విన్నర్ కి మొదటి బహుమతిగా 25 వేలు, రన్నర్ కి రెండో బహుమతిగా 10వేల నగదు బహుమతి అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎలాంటి ఎంట్రీ ఫీజ్ లేదని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి జైలు శిక్ష

**సిద్దిపేట రూరల్ మేజర్ న్యూస్:**

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి కోర్టు ఐదు రోజుల జైలు శిక్ష ను విధిచినట్లు రూరల్ ఎస్సై రాజేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం మండలంలో ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, బాసంపల్లి నరేష్ అనే వ్యక్తి మద్యం సేవించి వాహనం నడిపుతు పట్టుబడ్డాడని, దీంతో అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా నిందితుడికి ఐదు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు. వాహనాదారులు మద్యం సేవించి వాహనం నడపవద్దని ప్రజలకు సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.

## ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పించే పనులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడం మస్టర్ లో కల్పించే విధానం వలన కూలీలకు జరిగే నష్టాలను కూలీలకు వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామస్తులు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోని అధికారులు

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

మల్లన్న సాగర్ కెనాల్ నుండి సాగునీటిని విడుదల చేయాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని చింతమడక, సీతారాంపల్లి, మాచాపూర్, వెంకట్రావుపల్లి, బదనకల్ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం లక్ష్మీదేవి పల్లి చింతమడక గ్రామాల సరిహద్దు వద్ద ముస్తాబాద్ రోడ్డుపై తమకు వెంటనే సాగునీటిని విడుదల చేయాలని కోరుతూ ఆయా గ్రామాల రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్నాయి ఇప్పటికైనా అధికారులు స్పందించి మల్లన్న సాగర్ కెనాల్ నుండి సాగునీటిని విడుదల చేసి తమ పంటలను కాపాడాలని అధికారులను కోరారు. రోడ్డుపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోగా రూరల్ పోలీసులు జోక్యం చేసుకొని రైతులను సముదాయించి అక్కడి నుండి రైతులను పంపించారు.



# అభివృద్ధే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్**

**సిఎస్ఆర్ నిధులతో న్యాల్కల్ పీహెచ్‌సీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి**

**రూ.16 లక్షలతో మీటింగ్ హాల్, మరుగుదొడ్లు, వాటర్ ప్యూరిఫై ప్లాంట్ ప్రారంభం**



**న్యాల్కల్ , మేజర్ న్యూస్**

అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రం న్యాల్కల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిఎస్ఆర్ నిధులతో రూ.16 లక్షల వ్యయంతో చేపట్టిన మీటింగ్ హాల్, మరుగుదొడ్లు, వాటర్ ప్యూరిఫై పనులను మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఏ. చంద్రశేఖర రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వైద్య రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. న్యాల్కల్ ఆసుపత్రికి వచ్చే పరిసర ప్రాంతాల రోగులు సరైన మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నేతృత్వంలో వైద్య రంగాభివృద్ధికి విశేష కృషి జరుగుతోందని తెలిపారు. న్యాల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మీటింగ్ హాల్, మరుగుదొడ్లు, స్వచ్ఛమైన తాగునీటి సదుపాయం లేకపోవడం తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ విషయాన్ని సీవైడీఎం యాజమాన్యానికి వివరించగా, సిఎస్ఆర్ నిధుల ద్వారా పనులు చేపట్టడం జరిగిందన్నారు. అంతకుముందు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచడంలో కీలక పాత్ర పోషించిన వైద్య సిబ్బంది సబిత, మంజులను ఎంపీ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ న్యాల్కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని, ప్రత్యేక అంబులెన్స్‌ను కేటాయించాలని కోరారు. అలాగే ఆసుపత్రి ఆవరణలో విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేకపోవడంపై ఎంపీ అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ అండ్ ఐ ఆర్సీఐఈ ఇండియా హెడ్ వినాయక్ కడాస్కర్, సీవైడీఎం గ్రూప్ ప్లాంట్ హెడ్ సీఐఈ సౌరబ్ అగర్వాల్, సిఎస్ఆర్ మేనేజర్ ప్రశాంత్ శర్మ, జీఎం రవీంద్ర వైద్య, చంద్రజిత్ సర్దార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ జాదవ్, డీఎంహెచ్ఓ వసంతరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ లక్ష్మీ శైలజ, లేబర్ డిప్యూటీ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ జ్యోతి లక్ష్మి ప్రవీణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సిద్ధలింగయ్య స్వామి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సురేష్, సాయి, చింటూ, బద్రు స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక నిధులతో వార్డును మరింత అభివృద్ధి చేస్తా

## 10వ వార్డు అభ్యర్థి పట్లోళ్ల రేఖా ప్రవీణ్



**అందోల్ మేజర్ న్యూస్:**

స్పెషల్ డెవలప్ ఫౌండ్ నిధులతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లోళ్ల రేఖా ప్రవీణ్ అన్నారు.. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో జోరుగా ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. మంత్రి సహకారంతో స్పెషల్ డెవలప్ ఫండ్ నిధులను తీసుకువచ్చి వార్డును మరింత అభివృద్ధి చేస్తానన్నారు. వార్డు అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమవు తుందన్నారు. అధికారం లేని పార్టీకి ఓటేసి అభివృద్ధిని దూరం చేసుకోవద్దని అన్నారు. వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఆదరించి ఆశీర్వదించాలని ఆమె కోరారు.

# 5 ఏళ్ల బాలుడిపై వీధి కుక్కల దాడి



**పటాన్ చెరు మేజర్ న్యూస్...**

ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. శివ (5) అనే బాలుడిపై ఐదు వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేయడంతో బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఘటన సమయంలో బాలుడు ఇంటి సమీపంలో ఆడుకుంటుండగా కుక్కలు వెంబడించి కరిచినట్లు స్థానికులు తెలిపారు. బాలుడి అరుపులు విన్న స్థానికులు వెంటనే అక్కడికి చేరుకుని కుక్కలను తరిమికొట్టి రక్తస్రావంతో ఉన్న శివను రక్షించారు. ముందుగా సమీప ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి, పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం పటాన్‌చేరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రాంతంలో వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉందని, పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. “ఇంకెవరైనా ప్రాణాలు పోతేనే చర్యలుంటాయా?” అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ఘనంగా ఊర గంధం సమర్పణ మహోత్సవం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని సింగీతం గ్రామంలో ఈనెల 4వ తేదీ నుండి నిర్వహిస్తున్న హజరత్ సుల్తాన్ అహెమాద్ షా తర్కిరహమత్ తులనే ఉర్సు (జాతర) ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి గ్రామ సర్పంచ్ కె.శ్రావణి నిరంజన్ ఆధ్వర్యంలో ఊర గంధం మహోత్సవం ఘనంగా జరిగింది, కులమతాలకు అతీతంగా గ్రామస్తులందరు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రావణి నిరంజన్, ఎస్సై చైతన్య కిరణ్, ఉప సర్పంచ్ పెద్దగొల్ల మహేష్, బిఆర్ఎస్ నాయకులు ప్రశాంత్ పాటిల్, గౌసోద్దీన్, మైనార్టీ నాయకులు సుల్తాన్, రఫిక్, నిర్వాహకులు నబీ, మక్సుద్, సాబేర్ మరియు వార్డు సభ్యులు ప్రభాకర్, ప్రశాంత్, మొగులయ్య, నాయకులు లక్ష్మయ్య, ఆగమయ్య, కిష్టయ్య, రామకృష్ణ, నిరంజన్, భరత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ ను తనిఖీ చేసిన లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ పాండు

## ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష



**జిన్నారం మేజర్ న్యూస్:**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ విధులలో నిమగ్నమైన ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా మున్సిపల్ కార్యాలయాల్లో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని లోకల్ బాడీ అడిషనల్ కలెక్టర్ పాండు అన్నారు. శుక్రవారం జిన్నారం మున్సిపల్ కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయం లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు, సర్వీస్ ఓటర్లు సంబంధిత కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఏర్పాట్లకు సంబంధించిన పలు సూచనలు సలహాలను అధికారులకు అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్.తిరుపతి, ఎన్నికల సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

## 16వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రవిశంకర్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఒక్కసారి అవకాశం ఇవ్వండి తాను గెలిస్తే వార్డు అభివృద్ధికి సరికొత్త మేనిఫెస్టోతో నిరంతరం కృషి చేసి వార్డును అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉంచుతానని 16 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రవిశంకర్ అన్నారు. మొట్టమొదటిసారి రాజకీయాల్లోకి వచ్చిన నేను, రాజకీయ వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి యువతరానికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు వచ్చేలా పనిచేస్తానని ఆయన అన్నారు. ప్రజాసేవ కై ఇక్కడ పోటీ చేస్తున్నానని ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఉన్నతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. వార్డు అభివృద్ధికై తన దగ్గర ప్రత్యేక ప్రణాళిక ఉందని దాన్ని అమలు చేసి చూపిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరంతర అధ్యయనమే భవిష్యత్తుకు పునాది



**మేజర్ న్యూస్, కొండపాక :**

పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆత్మవిశ్వాసంతో లక్ష్యాలను చేరుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు దొమ్మాట బాల్ రెడ్డి పేర్కొన్నారు. కొండపాక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, కొండపాక టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన 'ప్రేరణాత్మక తరగతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... చిన్న నిర్ణయం జీవితాన్నే మార్చగలదని, విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేయకుండా జ్ఞాన సముపార్జనకు కేటాయించాలని తెలిపారు. గ్రంథాలయాలను సందర్శించి నిరంతర అధ్యయనం చేయడం ద్వారా భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చన్నారు. విద్యార్థులు తమ కలల సాకారం కోసం అంకితభావంతో కృషి చేయాలన్నారు. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ల మితిమీరిన వాడకం జీవితాన్ని చిందరవందర చేస్తుందని, ఈ కీలక సమయంలో విద్యార్థులు వీటిపై నియంత్రణ కలిగి ఉండాలని హెచ్చరించారు. విద్యార్థులలో సానుకూల మార్పు రావడానికి గురువులు చూపే నమ్మకమే ప్రధాన ప్రేరణ అని, వారి మార్గదర్శకత్వంలో క్రమశిక్షణతో చదవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ రమేష్, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి, కొండపాక టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జానకి రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామచంద్రం, కోశాధికారి రామస్వామి, మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే



**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా శుక్రవారం రోజున ధర్మాజీపేట గ్రామంలోని 6.7. 8. 9వార్డులలో బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ధర్మాజీపేట గ్రామం ప్రజలందరూ కూడా కేసీఆర్ నాయకత్వంలో ధర్మాజీపేటలో కారు గుర్తుపై ఓటు వేసి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్ నాయకత్వంలో గత ప్రభుత్వంలో అనేక నిధులు కేటాయించి ధర్మాజీపేట అభివృద్ధికి సహకరించామన్నారు. వివిధ కుల సంఘాలకు పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ గంగలో కలిపి డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కుంటూ పడే విధంగా ప్రజలను విస్మరిస్తున్నారని కనీసం యూరియా కూడా ఇవ్వలేని దయనీయ పరిస్థితుల్లో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పాలిట శాపంగా మారడం చాలా బాధాకరంగా ఉందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ పల్లెలు పచ్చదనంతోని రైతుల ముఖంలో చిరునవ్వులు వెలిగేలా చేయాలంటే ఈ ఎన్నికలు చాలా ప్రాధాన్యత తో కూడుకున్నాయని కచ్చితంగా ధర్మాజీపేట గ్రామ ప్రజలు టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ పంపించిన అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ధర్మాజీపేట గ్రామ ప్రజలను కోరారు. కచ్చితంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని దుబ్బాక మున్సిపల్ ఆఫీస్ పై గులాబీ జెండా ఎగరవేయాలన్నారు.

# మండలంలో పులి సంచారం పై పుకార్లు....

## ఆనవాళ్లను సేకరించిన ఫారెస్ట్, పోలీస్ అధికారులు....

**మద్దూర్/మేజర్ న్యూస్...**



మద్దూరు మండలంలోని పలు గ్రామాల్లో పులి సంచరిస్తున్నట్లు పుకార్లు వ్యాప్తి చెందడంతో మండల ప్రజలు ఉదయం మద్దూరు మండలంలోని సలకాపూర్ శివారు వ్యవసాయ భూములలో పెద్దపల్లి సంచరిస్తుండగా తాను చూసినట్లు గ్రామానికి చెందిన వేణు అనే వ్యక్తి తెలపడంతో పాటు మద్దూర్- ముస్త్యాల గ్రామాల మధ్య పాత నర్సరీ ప్రాంతంలో కూడా సంచరిస్తున్నట్టు ఓ మహిళ 100కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించింది. దీంతో చేర్యాల సిఐ రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై మహమ్మద్ ఆసిఫ్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు, సంఘటన స్థలాల్లో పాదముద్రల ఆనవాళ్లు సేకరించేందుకు ప్రయత్నించారు. చివరికి లభ్యమైన ఆనవాళ్లు పులిపాద ముద్రలు కావని అవి హైనా పాదముద్రలుగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాముడు తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో తిరుగుతున్నది పులులు కావని అన్నారు. ప్రజలు భయాందోళనలకు గురికా వద్దని కోరారు. రాత్రి వేళలో వ్యవసాయ భూములకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక..

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక మండల పరిధిలోని చికోడ్ గ్రామ 6వ వార్డు మెంబర్ మహమ్మద్ సాదిక్ బీ ఆర్ ఎస్ పార్టీని వీడి శుక్రవారం రోజున దుబ్బాక మండలం చికోడ్ గ్రామ సర్పంచ్ కొమిరె నరేష్ దుబ్బాక వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగరం బాల్ రెడ్డిల ఆధ్వర్యంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సోమాజిగూడ కార్పొరేటర్ శ్రీనివాస్ యాదవ్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ సాదిక్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు పేదల మధ్యతరగతి ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధతకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం పనిచేస్తామనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్ మొతొజి వెంకటాచారి వార్డు మెంబర్ డీజే రాజు కమ్మరి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ప్రచారం..

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో 4,5 వ వార్డులలో ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండె గోపాల్ రెడ్డి. 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొందడి కమల శ్రీనివాస్ లకు మద్దతుగా ప్రజలను కోరారు. శుక్రవారం రోజున గడప గడప ప్రచారం చేస్తూన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాటలు కాదు చేసిన అభివృద్ధి ప్రజలకు చూపించడం నా విధానమన్నారు ప్రజల సహకారంతో దుబ్బాక ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాను. రాబోయే కాలంలో సంక్షేమం అభివృద్ధి రెండింటినీ సమన్వయంగా కొనసాగిస్తాను అని తెలియజేశారు. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలంతా చూస్తున్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సన్న బియ్యం నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు రైతు భరోసా రైతు రుణమాఫీ సన్న వడ్లకు బోనస్ పథకం అమలు చేస్తున్నమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలంతా కాంగ్రెస్ కి అండగా ఉన్నారని తెలియజేశారు. దుబ్బాక మున్సిపాలిటీ లోఅన్ని వార్డులలో కాంగ్రెస్ జెండా ఎగురాలన్నారు. దుబ్బాక గౌరవం పెరగాలంటే ఇంకా అభివృద్ధి దిశగా వెళ్ళాలంటే పాలక వర్గం అధికార పార్టీ ఉంటే అభివృద్ధి సాధ్యం అవుతుందనితెలియజేశారు ఊరు పెరుగుతే ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అన్ని వార్డులలో భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# హుస్నాబాద్ లో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయండి

- -కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పై నాయకులను నిలదీయండి
- -కాంగ్రెస్ వాళ్ళ గారడి మాటలను నమ్మి ఓటేయద్దు
- -మాయమాటలు నమ్మి ఒకసారి మోసపోయాం మరోసారి మోసపోకండి
- -కారు గుర్తుకు ఓటు వేసి హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి సహకరించండి
- -హుస్నాబాద్ లో ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు



**హుస్నాబాద్, మేజర్ న్యూస్:**
హుస్నాబాద్ పట్టణంలో అభివృద్ధి పరుగులెత్తాలంటే టిఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని 6, 7, 8, 18, 19 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి దేవుడు లాంటి కెసిఆర్ ను దూరం చేసుకున్నామని, మరోసారి వాళ్ళ గారడి మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు. గారడీ మాటలు, మోసం చేయడంలో అక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుంటారని అన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చాక మొండిచూయి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. బాగా అభివృద్ధి చేస్తే పొన్నం ఇంటింటికి తిరిగి ఓట్లు ఎందుకు అడుగుతున్నాడని ప్రశ్నించారు. అభివృద్ధి జరిగితే ప్రజలే ఓట్లే వేస్తారు కదా అని అన్నారు. మంత్రి పొన్నంకు మాటలు తప్ప పనులు చేయడం చేతకాదు అన్నారు. ఎదుటివాళ్లను బురిడీ కొట్టించి ప్రయోజనం పొందడమే ఆయన లక్ష్యం అని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మాటతప్పిన కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నెలకు రూ.2500లు, తులం బంగారం ,స్కూటీల గురించి అడిగి నిలదీయాలని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి మున్సిపల్ను కైవసం చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ను కొట్టే దెబ్బకు 6 గ్యారంటీలు మొత్తం అమలు కావాలన్నారు. మంత్రి పొన్నం చెప్పే అబద్ధాల కోరు మాటలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి హుస్నాబాద్ అభివృద్ధికి బాటలు వేయాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణం....

## పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు....

**మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్...**
దూల్మిట్ట మండలంలోని బెక్కల్ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం బ్రమరాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారి మేలుకొలుపు, గంగ స్నానం, ఉదయం 11:45 నిమిషాలకు స్వాతి నక్షత్ర యుక్త అభిజిత్ లగ్నమున వీరశైవ ఆగమము ప్రకారం ఆలయ ప్రధాన అర్చకులు సిద్దాపురం శివప్ప వైదిక నిర్వహణలో అర్చకులు మఠం శివకుమార్, సిద్దాపురం భద్రప్ప, వంశీకృష్ణలు స్వామి వారి కల్యాణోత్సవాన్ని శాస్త్రోపకంగా జరిపించారు. అంతకుముందు సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు బెక్కల్ గ్రామ సర్పంచ్ నలగొప్పుల రేణుక రాములు దేవతామూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పించి కన్యదాతలుగా వ్యవహరించారు. అమ్మవారికి మహిళలు ఒడిబియ్యం పోశారు. కళ్యాణోత్సవానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తుల శివ నామస్మరణతో రామాచల క్షేత్రం మారుమోగింది. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, వేద ఆశీర్వచనం, పాత సమత రాములు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి ఆలయంలో భజనలు, సంకీర్తనలు, ఒగ్గు కళాకారులచే కథా కాలా క్షేపములను జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీధర్ రెడ్డి సర్పంచ్ లు బర్మ రాజ మల్లయ్య, నీరటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు మహేందర్, శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పాములపర్తి క్రీడాకారులకు ఏకరూప దుస్తులు అందజేత

**మర్కూక్ మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోజరుగుతున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ లీగల్ క్రికెట్ టీం సిక్స్ సీజన్లో భాగంగా పాములపర్తి గ్రామానికి చెందిన బోయిని రవీందర్ ఆ గ్రామానికి చెందిన క్రీడాకారులకు ఏకరూప దుస్తులు క్రీడ టీ షర్టులను అందజేశారు. అదేవిధంగా క్రీడాకారులకు స్పోర్ట్స్ షూస్ ని క్రీడాకారులకు చిన్న పోయిన మల్లేశం, దండు కర్ణాకర్, మేకల స్వామి, చెక్కల స్వామి లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు ఈ స్థాయి నుంచే రాష్ట్ర స్థాయికి వెళ్లాలని వారు కోరారు. అనంతరం రెండవ రోజైనా శుక్రవారం మర్కూక్ గ్రామం చెందిన టీము గెలుపొందడంతో వారికి గిఫ్టుగా ఎర్రగుంట ప్రవీణ్ నగతు ను అందజేశారు. కార్యక్రమంలో సంతోష్, కే ప్రవీణ్ చారి, కుమ్మరి పాండు, ప్రవీణ్ యాదవ్, శశిధర్, దుర్గన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ సంఘం కార్యవర్గం ఎన్నిక

**మేజర్ న్యూస్, కొండపాక :**
దుద్దెడ గ్రామ ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం జరిగింది. ఈ ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా మాజీద్ పాషా, ఉపాధ్యక్షులుగా అస్లాం, నహీం జనరల్ సెక్రటరీగా నవీద్ క్యాషియర్ గా ఎండి రఫీ, సలహాదారులుగా జబ్బర్, మొయినుద్దీన్, హైమద్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల పంపిణీ

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



పాఠశాల విద్యార్థుల కోసం పాఠశాల విద్యాశాఖ నూతనంగా తయారుచేసిన హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం పంపిణీ చేశారు. ప్రభుత్వం పంపిణీ చేసిన ప్రోగ్రెస్ కార్డుల్లో సమగ్ర సమాచారం ఉందని దానిని ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు నింపి విద్యార్థులకు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ రవి, సిఆర్పి సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీతారామచంద్రస్వామి కళ్యాణం

**మేజర్ న్యూస్, నంగునూరు:-**
నంగునూరులో తోకల కొండపై వెలసిన అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, కళ్యాణకర్త శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు .గ్రామ పురోహితులు అదిరాల సాయినాథ శర్మ వేద మంత్రోత్సవంతో ఆలయ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ దంపతులు స్వామి కళ్యాణం, పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకొని కట్న కానుకలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య, ఉప సర్పంచ్ ల పోరం మండల అధ్యక్షులు కోల శ్రీధర్ గౌడ్, నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఇన్స్టాగ్రామ్‌లో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన యువకుడు బైండోవర్

## ఎస్సై అమరేందర్ రెడ్డి



**కౌడిపల్లి మేజర్ న్యూస్:**
సోషల్ మీడియా ఇన్స్టాగ్రామ్ లో అసభ్యకరమైన పోస్టులు పెడుతూ ఇబ్బంది కలిగించిన యువకుడిని అరెస్టు, కేసు నమోదు చేసి కౌడిపల్లి ఎమ్మార్వో ముందు బైండోవర్ చేసిన ఘటన శుక్రవారం నాడు చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలానికి చెందిన ఒక మహిళ తన కూతురు పేరు ఫోటో ఉపయోగించి కూతురి పేరుతో ఫేక్ ఇన్స్టాగ్రామ్ అకౌంట్ ఓపెన్ చేసి అభ్యంతకర పోస్టులు ˉఎడుతూన్నారనీ ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా అతను కామారెడ్డి జిల్లా భూంపల్లి, సదాశివ నగర్ కు చెందిన సంగెం రాఘవ (21) తండ్రి రాజీ రెడ్డి అని తెలిసింది. టెక్నికల్ గా ఇన్వెస్టిగేషన్ చేసి ఇన్స్టాగ్రామ్ లో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి సదరు మహిళపై అసభ్యకరమైన పోస్టులు పెట్టారని విచారణలో తెలియడంతో నిందితుడిని పట్టుకొని కేసు నమోదు చేసి స్థానిక ఎమ్మార్వో ఎదుట బైడోవర్ చేసినట్లు కౌడిపల్లి ఎస్సై అమరేందర్ రెడ్డి తెలిపారు. అంతేకాకుండా ఇలాంటి అసభ్యకరమైన పోస్టులు పెట్టి ఎవరినైనా ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బైకులు దొంగలించిన వ్యక్తి అరెస్ట్

## 4 బైకులు స్వాధీనం.
## అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి.



**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**
వివిధ ప్రాంతాల్లో బైకులు దొంగలించిన ఇద్దరు వ్యక్తులలో ఒక వ్యక్తి కురుమ రాజశేఖర్ ని అరెస్టు చేసి నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు. మరో వ్యక్తి దుండగుల అశోక్ పరారీలో ఉన్నట్లు అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి తెలిపారు. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని పోలీస్ స్టేషన్ లో ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్న కేసు వివరాలు వెల్లడించారు.. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం కొమలంచ గ్రామానికి చెందిన కురుమ రాజశేఖర్ . అతని సహచరుడు దుండగులు అశోక్ తో కలసి ద్విచక్ర వాహనాలు దొంగలిస్తున్నారని సమాచారం అందడంతో శు క్రవారం తెల్లవారుజామున కురుమ రాజశేఖర్ ను అరెస్టు చేసి పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించడంతోపాటు అతని వద్దనుండి నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాజశేఖర్ ను విచారించగా అతని సహచరుడు దుండగుల అశోక్ తో కలిసి పెద్ద శంకరంపేట మెదక్ టౌన్ నిజాంసాగర్ ఎల్లారెడ్డి ప్రాంతాల్లో ఇద్దరు కలిసి బైకులు దొంగలించినట్లు వివరించారు. దుండగుల అశోక్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సిఐ తెలిపారు. గతంలో చాలా చోట్ల దొంగతనాలు చేసి జైలు కు వెళ్లి వచ్చినట్లు. సంగారెడ్డి జిల్లా జైలలో కుర్మ రాజశేఖర్ కు దుండగుల అశోక్ పరిచయం అయ్యాడని వివరించారు.. ద్విచక్ర వాహనాల రికవరీ కేసును విజయవంతంగా చేదించిన పేట ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి పిసి లు వినోద్ రామ్ సింగ్ ను అభినందించారు. కురుమ రాజశేఖర పై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వివరించారు..

# తపాల శాఖ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## సంగారెడ్డి డివిజన్ తపాలా శాఖ సూపరిండెంట్ శ్రీహరి

**పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్**



గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తపాల శాఖ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి డివిజన్ తపాలా శాఖ సూపరిండెంట్ శ్రీహరి అన్నారు. శుక్రవారం సాయంత్రం పెద్ద శంకరంపేట నిజాంపేట్ రేగోడు మండలాల బిపిఎం లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తపాల శాఖలో పనిచేస్తున్న బిపిఎంలు వారికి ఇచ్చిన లక్ష్యాలను సాధించాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తపాల శాఖ ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలకు వివరించాలన్నారు. పి ఎల్ ఐ. ఆర్ పి ఎల్ ఐ. ఎస్ బి . ఆర్ డి. ఇన్సూరెన్స్ పథకాలను సుకన్య సమృద్ధి యోజన వంటి పథకాలపై బిపిఎంలు ప్రజలకు వివరించడంతోపాటు నూతన పాలసీలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి భాష. మెయిల్ వెర్షన్ అశోక్. పెద్ద శంకరంపేట రేగోడు నిజాంపేట మండలాల బిపిఎంలు తదితరులు పాల్గొన్నారు..

# 2026-28 సంవత్సరాలకు నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీకి దరఖాస్తుల ఆహ్వానం

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**
2026–28 సంవత్సరాల కాలానికి నూతన అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ కమిషనర్ ప్రియాంక తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమాచార & ప్రజా సంబంధాల శాఖ మంత్రి 02.02.2026 న సమాచార & ప్రజా సంబంధాల శాఖ నూతన వెబ్‌సైట్‌తో పాటు అక్రిడిటేషన్ మాడ్యూల్‌ను అధికారికంగా ప్రారంభించారని పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు 28.02.2026 న ముగియనున్నందున, 202628 సంవత్సరాలకు గాను కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను కమిషనర్, సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ, హైదరాబాద్‌కు సమర్పించాలని సూచించారు. అలాగే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సంబంధిత జిల్లాల జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారులకు పేర్ల జాబితాను పంపవచ్చని తెలిపారు. మీడియా యాజమాన్యాల ద్వారా పేర్లు పంపబడిన జర్నలిస్టులు సమాచార మరియు ప్రజా సంబంధాల శాఖ వెబ్‌సైట్ http://ipr.telangana.gov.in ను సందర్శించి అక్రిడిటేషన్ కోసం తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని సూచించారు. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ తేదీని 09.02.2026గా ఖరారు చేసినట్లు కమిషనర్ వివరించారు.

# టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి

## - రూ18,600 నగదు, 5మొబైల్ ఫోన్లు స్వాధీనం



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**
మెదక్ జిల్లా కూల్చారం మండలం పరిధిలోని రాంపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 5గురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంపూర్ అటవీ ప్రాంతం లో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేశారు. ఈ దాడిలో 5గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ18.600 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారు బోలా శేఖర్, కత శ్రీనివాస్, మస్కరి శ్రీశైలం, గుమ్మడి సురేష్, మ్యాకల యాదగిరి పోలీసులు గుర్తించారు. వారిని కూల్చారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

# వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**



మండల పరిధిలోని రామోజిపల్లిలో శుక్రవారం ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామ శివస్వాముల అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహాశివుడికి అభిషేకాలు, పడిపూజతో పాటు రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. భక్తుల భజనలు కీర్తనలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో శివస్వాములు గణేష్, సాయిలు, రాకేష్, హన్మంతు, మహేష్, సాయికుమార్, నాగరాజు తదితరులున్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

**కోహిర్, మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోని మనియార్ పల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ యువకులు సర్పంచ్ రాజుకుమార్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామానికి వచ్చేటువంటి బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలపై యువకులు వివరించారు. ఈ విషయంపై గ్రామ సర్పంచ్ రాజుకుమార్ స్పందించి మాట్లాడుతూ గ్రామంలోకి బస్సు జహీరాబాద్ నుండి మనియార్ పల్లి గ్రామం వరకు బస్సు ఉదయం, సాయంత్రం రెండు సార్లు వస్తుందని, కోవిడ్ బి2019 కంటే ముందు నాలుగు సార్లు వచ్చేదని, ప్రజలకు, ప్రయాణికులకు చాలా సౌకర్యవంతంగా ఉండేదని పేర్కొన్నారు. ఉదయం 5.గంటలకు ఉద్యోగానికి వెళ్లే వారికి, రాత్రి10. ఉద్యోగం నుండి ఇంటికి వచ్చే వారికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయం ఆర్టీసీ డిపో మేనేజర్ కు వివరించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎలాంటి రవాణా సౌకర్యం లేక ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. గ్రామ యువకులతో కలిసి ఆర్టీసీ డిపో మేనేజర్ కు లేక రాయడం జరిగిందని వివరించారు.